# పదోతరగతి తెలుగు పేపర్-2 మోడల్ పేపర్

సమయం : 2 గం. 45 ని. పార్ట్-ఎ,బి మార్కులు: 40

సమయం: 2 గం.15ని. పార్ట్-ఎ మార్కులు: 30

## అవగాహన- ప్రతిస్పందన

అ) కింది గద్యాన్ని చదివి, ఖాళీలను పూరించండి.

5 × 1 = 5

రావణుడు సీతతో లంకకు చేరాడు. తన అంత:పురంలో సీతనుంచాడు. తన వైభవమంతా చూపించాడు. దాన్ని తృణప్రాయంగా భావించింది సీత. కనికరించమని కాళ్లపై పట్టాడు. నిరాకరించింది ఆ మహాసాధ్వి. భరించలేకపోయాడు దశకంఠుడు. ఆవేశంతో, 'మైథిలీ! నీకు పన్నెండు నెలలు గడువు ఇస్తున్నాను. ఈ లోపు నువ్వు దారికి రాకపోతే మరునాడే ప్రాత:కాల భోజనానికి వంటవాళ్లు నిన్ను సిద్ధం చేస్తారని' బెదిరించాడు. అక్కడి రాక్షసులతో,' ఈమెను అశోకవనానికి తీసుకు పొండి. వనం మధ్య ఒక రహస్య ప్రదేశంలో ఉంచి చుట్టూ కాపలాగా ఉండండి. ఎలాగో ఒకలాగ ఈమెను ఒప్పించండి' అని ఆజ్ఞాపించి రుసరుసలాడుతూ వెళ్లాడు. ఆడపులుల మధ్య జింకలాగ, రాక్షస స్త్రీల మధ్య సీత బిక్కుబిక్కుమంటూ కాలాన్ని గడుపుతుంది.

ప్రశ్నలు
1) రావణుడు తన వైభవాన్ని ఎవరికి చూపించాడు?
2) రాక్షస స్త్రీల మధ్య సీత ఎలా ఉంది?
3) మైథిలీ అంటే ఎవరు?
4) రావణుడు రాక్షసులతో సీతను ఎక్కడ ఉంచ మన్నాడు?
5) సీతకు రావణుడు ఇచ్చిన గడువు సమయం ఎంత?

ఆ). కింది గద్యాన్ని చదివి, ఐదు కీలక పదాలు గుర్తించండి.

5 × 1 = 5

ప్రజల్లో నైతికవర్తన, ధర్మనిరతి నశించాయి. స్వార్థం పెరిగింది. కులవ్యవస్థ వెర్రితలలు వేసింది. వ్యవసాయానికి, చేతివృత్తులకు ఆదరణ లేదు. ఉద్యోగాల పట్ల ఆకర్షణ పెరిగింది. ఉద్యోగుల్లో లంచగొండితనం, మోసం పెరిగిపోయాయి. విలాస జీవనం మరిగి జనం పల్లెలు వదిలి పట్టణాలకు ఎగబడసాగారు.

6) _______
7) _______
8) _______
9) _______
10) _______

ఇ) కిందిపద్యాల్లో ఒకదానికి పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి. 1×5 =5

కులమున్ రాజ్యముc దేజమున్ ........ బనుపుమావర్ణిన్ వదాన్యోత్తమా!

(లేదా)

ఊరూరం జనులెల్ల భిక్షమిడరో... రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వ రా!

ఈ) కింది పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబు రాయండి. 5 × 1 = 5

తరువు లతిరసఫలభార గురుతగాంచు
నింగి వ్రేలుచు నమృత మొసంగు మేఘు
డుద్ధతులు గారు బుధులు సమృద్ధిచేత
జగతి నుపకర్తలకు నిది సహజ గుణము

ప్రశ్నలు: 12) తరువులు అంటే అర్థం?
13) నింగిని వేలాడుతూ అమృతాన్ని ఇచ్చేవాడు ఎవరు?
14) ఉపకర్తలు అంటే ఎవరు?
15) ఉపకర్తల సహజగుణం ఏది?
16) ఈ పద్యానికి శీర్షిక సూచించండి.

## వ్యక్తీకరణ – సృజనాత్మకత

అ) కింది ప్రశ్నల్లో ఏవైనా రెండింటికి జవాబులు రాయండి?

2 × 5 = 10

17) 'దురాశ దుఖా:నికి చేటు' నీతిని తెలిపే కథను రాయండి.
18) నీటి(జలం) ప్రాముఖ్యతను వర్ణిస్తూ కవిత రాయండి.
19) మీ పాఠశాలలో జరిగే బాలల దినోత్సవం కార్యక్రమానికి 'సజ్జనార్' గారు వస్తున్నారు. వారిని ప్రశ్నించడానికి ప్రశ్నావళి రూపొందించండి.

## పార్ట్ - బి

సూచనలు: సరైన సమాధానాలను ఎ/బి/సి/డిలలో ఈ ప్రశ్నాపత్రంలోనే నిర్దేశించిన బ్రాకెట్లలో రాయండి.

భాషాంశాలు(వ్యాకరణం) 20×½=10

1) కింది వాటిలో సవర్ణదీర్ఘ సంధి కానిది? ( )
ఎ) రామాలయం బి) ప్రళయాగ్ని
సి) విద్యార్థి డి) పరోపకారం

2) సూర్యోదయం అనేది ఏ సంధి? ( )
ఎ) గుణ సంధి బి) అత్వ సంధి
సి) సవర్ణదీర్ఘ సంధి డి) యణాదేశసంధి

3) నలుదిక్కులు అనేది ఏ సమాసం? ( )
ఎ) ద్వంద్వ సమాసం బి) ద్విగు సమాసం
సి) బహువ్రీహి సమాసం డి) షష్ఠీ తత్పురుష సమాసం

4) రసైక అనే పదాన్ని విడదీయండి ? ( )
ఎ) రస + ఏక బి) రసా + ఏక
సి) రసం + ఐక డి) రసై + ఐక

5) వాడు + కొట్టె పదాలను కలిపి రాయండి. ( )
ఎ) వాడుc కొట్టె బి) వాడు గొట్టె
సి) వాడున్‌గొట్టె డి) వాడ్గొట్టె

6. కింది వాటిలో సంభావన పూర్వపద కర్మధారయ సమాసానికి ఉదాహరణ ఏది? ( )
ఎ) అష్టైశ్వర్యాలు బి) నాల్గుగడులు
సి) సరయూ నది డి) త్రినేత్రుడు

7. పార్వతి పరమేశ్వరులు అనే పదానికి విగ్రహవాక్యం?() ఎ) పార్వతి యొక్క పరమేశ్వరులు
బి) పార్వతి కొరకు పరమేశ్వరులు
సి) పార్వతి యందలి పరమేశ్వరులు
డి) పార్వతియును, పరమేశ్వరుడుయును

8. బ్రహ్మణ భక్తి – ఏ సమాసం? ( )
ఎ) షష్ఠీ తత్పురుష సమాసం
బి) సప్తమీ తత్పురుష సమాసం
సి) రూపక సమాసం
డి) చతుర్థీ తత్పురుష సమాసం

9. కమలాక్షు నర్చించు కరములు కరములు– ఇందులో ఉన్న అలంకారం ఏది? ( )
ఎ) ఛేకాను ప్రాస బి) లాటాను ప్రాస
సి) యమకం డి) వృత్త్యాను ప్రాస

10. నా నూనె నీ నూనె కాదా! నాయనా నీవే నేను నేనే నీవు– దీనిలో ఉన్న అలంకారం ఏది?
ఎ) వృత్త్యానుప్రాస బి) అంత్యను ప్రాస
సి) ఛేకాను ప్రాస డి) ఉత్ప్రేక్షాలంకారం

11. రజనీ ముఖం చంద్రబింబం వలె మనోహరంగా ఉంది– ఇందులో ఉన్న ఉపమావాచకం ఏది? ( )
ఎ) రజనీముఖం బి) చంద్రబింబం
సి) వలె డి) మనోహరంగా

12. మా నగరంలోని మేడలు ఆకాశాన్ని తాకుతున్నాయి– ఇది ఏ అలంకారం? ( )
ఎ) అతిశయోక్తి బి) స్వభావోక్తి
సి) ఉపమాలంకారం డి) ఉత్ప్రేక్షాలంకారం

13. శార్దూలంలోని గణాలు ఏవి? ( )
ఎ) మ,స,జ,స,త,త,గ బి) న,జ,భ,జ,జ,జ,ర
సి) స,భ,ర,న,మ,య,వ డి) భ,ర,న,భ,భ,ర,వ

14. 20 అక్షరాలు ఏ పద్యంలో ఉంటాయి. ( )
ఎ) శార్దూలం బి) మత్తేభం
సి) ఉత్పలమాల డి) బి, సి

15. చంపకమాలలో ఎన్నో అక్షరం యతిస్థానం ( )
ఎ) 11 బి) 10 బి) 13 సి) 14

16. ఇంద్రగణాలు ఎన్ని ( )
ఎ) 5 బి) 2 సి) 4 డి) 6

17. రాముడు రావణుడిని సంహరించెను– కర్మణీ వాక్యంలోకి మార్చండి? ( )
ఎ) రాముడు సంహరించెను రావణుడిని
బి) సంహరించాడు రాముడు రావణుడిని
సి) రాముడి చేత రావణుడు సంహరించబడ్డాడు.
డి) రావణుడిని సంహరించెను రాముడు

18. రవి హైద్రాబాద్ వెళ్లాడు. రవి చార్మినార్ చూశాడు
(సంశ్లిష్ట వాక్యంలోకి మార్చి రాయండి.) ( )

www.sakshieducation.com

ఎ) రవి హైద్రాబాద్ వెళ్లాడు మరియు చార్మినార్ చూశాడు
బి) రవి హైద్రాబాద్ వెళ్లి చార్మినార్ చూశాడు
సి) రవి వెళ్లాడు హైదరాబాద్ చూశాడు చార్మినార్
డి) ఏదీకాదు

19. ''నేను నా తల్లిదండ్రులను పూజిస్తున్నాను'' అన్నాడు రాజేష్ – దీన్ని పరోక్ష కథనంలోకి మార్చండి. ( )
ఎ) తాను పూజిస్తున్నాడు తన తల్లిదండ్రుల్ని
బి) ''తాను తన తల్లిదండ్రుల్ని పూజిస్తున్నాను'' అన్నాడు రాజేష్
సి) తాను తన తల్లిదండ్రుల్ని పూజిస్తున్నానన్నాడు రాజేష్
డి) అన్నీ సరైనవే.

20. పర్వతములూ, అరణ్యములూ కాంచటానికి బహు అచ్చెరువు గొల్పుచుండెను – వ్యవహార భాషలోనికి మార్చండి ( )
ఎ) పర్వతాలు, అరణ్యాలు చూడ్డానికి చాలా ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నాయి.
బి) పర్వతములు, అరణ్యములు చాలా ఆశ్చర్యాన్ని గొల్పెను
సి) పర్వతాలు, అరణ్యములు కాంచడానికి ఎక్కువగా అచ్చెరువు కల్గిస్తున్నాయి.
డి) పర్వతములు, అరణ్యములు చూస్తా ఉంటే ఎంతో, ఎంతెంతో ఆశ్చర్యంగా కన్పిస్తున్నాయి.

## సమాధానాలు- వివరణలు

**I.అ)** 1. సీతకు
2. ఆడపులుల మధ్య జింకలాగా
3. సీత
4. అశోకవనం మధ్య రహస్య ప్రదేశంలో
5. పన్నెండు నెలలు

**ఆ)** 6. నైతిక వర్తన
7. ధర్మనిరతి
8. వెర్రితలలు
9. లంచగొండితనం
10. విలాస జీవనం

11. ఇ) కులమున్ రాజ్యముఁ దేజమున్ నిలుపు మీ కుబ్జుండు విశ్వంభరుం
డలఁతిం బోఁడు త్రివిక్రమస్ఫురణవాఁడై నిండు బ్రహ్మాండముం
గలఁడే మాన్పనొకండు? నా పలుకు లాకర్ణింపు కర్ణంబులన్
వలదీ దానము గీనముం; బనుపుమా వర్ణిన్ వదాన్యోత్తమా!

**భావం:** 'దాతలలో గొప్పవాడా! ఓ బలిచక్రవర్తీ ! నీ రాక్షస కులాన్నీ, రాజ్యాన్నీ, తేజస్సును నిలుపుకో ! ఈ పొట్టివాడు విష్ణుమూర్తి. వాడు అంత తేలికగా వెళ్లడు. మూడడుగులతో మూడు లోకాలను ఆక్రమించే త్రివిక్రమ రూపాన్ని పొంది ఈ బ్రహ్మాండమంతా ఆక్రమిస్తాడు. అతడిని ఎవ్వరూ ఆపలేరు. నామాటవిను. ఈ దానం గీనం వద్దు. ఈ బ్రహ్మచారిని పంపించు' అని శుక్రాచార్యుడు బలిచక్రవర్తితో అన్నాడు

**(లేదా)**

**ఇ)** ఊరూరం జనులెల్ల బిక్షమిడరో, యుండంగుహల్గల్గవో
చీరానీకము వీధులం దొరకదో, శీతామృత స్వచ్ఛవా:
పూరం బేరుల బారదో, తపసులం బ్రోవంగ రీ వోపవో
చేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళ హస్తీశ్వరా!

**భావం:** శ్రీకాళ హస్తీశ్వరా ! తినడానికి భిక్షం అడిగితే ప్రతి ఊరిలోనూ ప్రజలు భిక్షం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీదుల్లో దొరుకుతాయి. తాగడానికి నదుల్లో చల్లని అమృతం లాంటి తియ్యని నీరు ఉంది. తపస్సు చేసుకునే మనుష్యులను కాపాడటానికి నీవున్నావు. ఈ ప్రజలు రాజు లను ఎందుకు ఆశ్రయిస్తున్నారో తెలి యడం లేదు.

ఈ) 12) చెట్లు
13) మేఘుడు
14) ఉపకారం చేసేవారు
15) సమృద్ధి ఉన్న ఉద్ధతులు కాకపోవడం

16. ఉపకర్తల సహజ గుణం

17. రామాపురంలో రామయ్య అనే వ్యాపారి ఉండేవాడు. అతనికి ఎంత డబ్బున్న తృప్తిలేదు. ఇంకా కావాలని ఇంట్లో చెప్పకుండా హిమాలయాల్లోకి వెళ్లి చాలా సంవత్సరాలు తపస్సు చేస్తాడు. దేవుడు ప్రత్యక్షమై వరం కోరుకో అంటాడు. అప్పుడు రామయ్య ముట్టిందల్లా బంగారం కావాలని కోరుకుంటాడు. దేవుడు తథాస్తు అంటాడు. రామయ్య తన ఇంటికి చేరుకుంటాడు. రాగానే తన ఇల్లును, వస్తువులనూ ముట్టుకుంటాడు. అన్నీ బంగారంగా మారతాయి. పట్టరాని సంతోషంతో రామయ్య ఉండగా, వాళ్ల కూతురు వచ్చి అతడిని పట్టుకోగా తను బంగారంలా మారుతుంది. ఆ తర్వాతి తన భార్య వెనుక నుంచి వచ్చి అతన్ని పట్టుకోగా తను బంగారంలా మారుతుంది. కూతురిని, భార్యని బంగారంలాగా చూస్తూ ఏడ్చి ఏడ్చి వెక్కిళ్లు రాగా నీళ్లకుండను ముట్టుకుంటాడు. అది బంగారంలాగా మారుతుంది. రామయ్య తిండి, నీరు, భార్యపిల్లలు లేక ఏడ్చి ఏడ్చి దిక్కులేని చావు చస్తాడు.

**నీతి: దురాశ దు:ఖానికి చేటు**

18. **నీటి(జలం) ప్రాముఖ్యత – కవిత**
జీవకోటి మనుగడకి ప్రాణాధారం జలం
జలమును పొదుపు చేస్తే కల్గుతుంది ఫలం
జలమును వృధా చేస్తే ఏముంటది ప్రతిఫలం
జలమును రక్షిస్తే భావితరాల భవిష్యత్తు ఉజ్జ్వలం
జలమును నిలపడానికై కృషి చేయాలి ప్రతి ఒక్కరం
జలమును కాపాడటానికై పెంచాలి వనాన్ని మనం
జలమే కదా మన జీవన తొలి సోపానం
ప్రపంచపటంలో ఆక్రమించింది జలమే అధిక స్థానం
జలమును కాపాడితే ప్రపంచం సస్యశ్యామలం
జలము ఆగ్రహిస్తే ప్రాణికోటి అతలాకుతలం
అందుకే జలో రక్షతి రక్షిత:

19) 1. నమస్కారం సార్! బాగున్నారా?
2. మీరు ఉద్యోగంలో చేరి ఎంతకాలం అయ్యింది.
3. మీరు ఇప్పటివరకు ఎన్ని ఎన్‌కౌంటర్‌లు చేశారు.
4. మీరు ఎన్నిసార్లు పైఅధికారుల నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్నారు.
5. మీ చేతిలో నుంచి దోషులు ఎప్పుడైనా తప్పించుకున్న సంధర్భాలు ఉన్నాయా?
6. మీరు ఈ ఉద్యోగం చేయడానికి మీ కుటుంబ సభ్యులు సహకారం ఉందా?
7. మిమ్మల్ని ఈ ఉద్యోగంలో చేరమని ప్రోత్సహించింది ఎవరు?
8. సమాజంలో నేరాలు– అఘాయి త్యాలు జరగకుండా ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?
9. నేటి సమాజంలో ఆడపిల్లలు ధైర్యంగా ఉండటానికి మీరిచ్చే సందేశం ఏమిటి?
10. మీరు మీ వృత్తికి ప్రాముఖ్యతనిస్తారా? లేదా కుటుంబానికి ప్రాముఖ్యతనిస్తారా?
11. ఇంకా మీరు ఈ సమాజాన్ని ఎలా చైతన్య ̄పరచాలనుకుంటున్నారు?
12. మీ ఉద్యోగంలో ఎప్పుడైనా ఆటంకాలు ఎదురైనాయా?
13. మీ మా విద్యార్థులకు ఇచ్చే సలహాలు, సూచనలు ఏమిటి? ధన్యవాదాలు సార్.

## పార్ట్ బి సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) డి | 2) ఎ | 3) బి | 4) ఎ | 5) బి | 6) సి |
| 7) డి | 8) బి | 9) బి | 10) ఎ | 11) సి | 12) ఎ |
| 13) ఎ | 14) డి | 15) ఎ | 16) డి | 17) సి | 18) బి |
| 19) సి | 20) ఎ | | | | |

www.sakshieducation.com